

# చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

## నలుగురు పోలీసులకు గాయాలు

**విజయవాడ,మార్చి31(నినాదం):** కృ ష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాల య్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయప డిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలిం చారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీ సులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

# జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

## అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి, మార్చి 31 (నినాదం)** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీన దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కిం చుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరి పాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయ మని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనో పాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ము ళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**RENIGUNTA**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **01.07.2026** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, 2/158,
Sri Srinivasa Residency,
Near RTC Bus Stand, Renigunta,
Tirpathi District, Andhra Pradesh State,
Pin – 517520.
Phone No - 09188903958, 08138909949.
Email id : mgren2539@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# హుండీ లెక్కింపులో చేతివాటం

**విజయవాడ,మార్చి 31(నినాదం):**



ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు. అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అను మానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా విషయం వెలుగు చూసింది. తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1.25లక్షల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన సిబ్బందికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

# గ్రామంలో డయేరియా వ్యాప్తి

## మాంసం దుకాణాల బంద్

**విజయవాడ,మార్చి31(నినాదం)**

నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతోంది. పలువురు ఆస్పత్రి పాలయ్యారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అధికారులు సూచించారు.దీంతో ముందు జాగ్రత్తగా మాంసం దుకాణాలను బంద్ పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు వారంరోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సి పాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు. మరికొందరికి ఇళ్ల వద్దే చికిత్స అందజేస్తున్నారు వైద్యులు. డయేరియా ప్రబలడంతో అప్రమత్తమైన మున్సిపాలిటీ అధికారులు మాంసం విక్రయాలపై నిషేధం విధించారు.



# మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి రూరల్,మార్చి 31(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో జరగబోయే మహనీయుల జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించా లని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో,తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్యని ర్వహణ పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ఏప్రిల్ 5 న డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ జయంతి,ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికా రికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల సందర్భంగా మహనీ యుల జీవిత చరిత్రను,వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటి చెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రచా రంలో భాగంగా కరపత్రాలు,గోడ పత్రికల ముద్రణతో పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల, ప్రతినిధులు, మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి,మండల రవీందర్,వివిధ దళిత కుల సంఘాల నాయకులు మామిడిపల్లి బాపయ్య, సంఘాల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాణాసంచా బాధితులకు పరామర్శ

## మెరుగైన వైద్యం అందుతోందని మంత్రి కొల్లు వెల్లడి



**అమరావతి,మార్చి31(నినాదం):** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎనఆరఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితు లను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. దీపావళి సమయంలో అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్ష ణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందని అన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహ కారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఉదయం చల్లపల్లి పోలీస్ వాహనంలో పేలుడు సంభ వించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను పోలీసు వాహనంలో తరలిస్తుం డగా ప్రమాదం జరిగింది. వాహనంలోని టపాసులు ఒక్కసారిగా పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

# జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరూ కొట్టేయలేరు

## అభివృద్ధిని ఓర్వలేకనే ప్రభుత్వంపై జగన్ విమర్శలు

### మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,మార్చి31(నినాదం):** జగన్ క్రిమినల్, దోపిడీ విధ్వంసాల క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలే రని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. తన ఐదేళ్ల పాలనలో చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేక చంద్రబాబు చేపడుతున్న అభివ వృద్ధిని క్రెడిట్ చోరీ చేసేందుకు జగన్ యత్నిస్తున్నారని విమర్శిం చారు. జగన్ అబద్ధాలకు ప్రచారం కల్పించేందుకు ఆయన సైకో బ్యాచ్ పరితపిస్తోందని మంత్రి అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చరిత్రలో చంద్రబాబు చరిత్రకారుడిగా గుర్తుండిపోతే.. జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలే రంటూ మంత్రి ఎద్దేవా చేశారు. కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయలేని క్రెడిట్ జగన్‌దేనని అన్నారు. రాష్ట్రానికి ధ్వంసకారుడు, దోపీడీదారు డనే క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంతమన్నారు. సొంత బాబాయ్‌ను హత్యచేసి పిన్నమ్మ తాళిబొట్టు తెంచిన కేసులో జగన్ ఆడిన డ్రామాల క్రెడిట్ కూడా ఎవరూ చోరీ చేయలేరని చెప్పారు. కన్నతల్లి, సొంత చెల్లిని రోడ్డున పడేసిన క్రెడిట్ ఎవ్వరూ కోరుకోరు కూడా అని వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్, సాండ్, మైన్, వైన్, గంజాయ్ వంటి క్రెడిట్‌లతో యువత సహా ఎందరో జీవితాలను జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. దుర్మార్గమైన ఆలోచనలతో రాష్ట్రాన్ని సర్వనా శనం చేసి.. 151స్థానాలు వచ్చిన పార్టీని 11కు దిగజార్చిన క్రెడిట్ ఒక్క జగన్‌ది మాత్రమేనంటూ మంత్రి విమర్శించారు. అమరావతి తీర్మానంపై సమాధానం చెప్పలేక, కుటిల రాజకీయాలకు పాల్పడు తున్న వైసీపీ నేతలకు ఇక పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. వైసీపీ భవిష్యత్తు ఇక అంధకారమే అని అన్నారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ పన్నే కుట్రలు ఇక పారవన్నారు.

# మహావీరుడికి జగన్ నివాళి



**గుంటూరు,మార్చి31(నినాదం):** వైసిపి కేంద్ర కార్యాలయంలో మహవీర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ మహవీర్ చిత్రపటానికి వైసిపి అధినేత జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మనోజ్ కొఠారి, కుందన్ గాంధీ , ప్రవీణ్ ఫౌలాముతా , ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు పేలుడు ఘటనపై మంత్రి వాసంశెట్టి దిగ్భ్రాంతి

## ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి



**అమరావతి,మార్చి31(నినాదం):** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదా నికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటిం చాలని మంత్రి ఆదేశించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. బాధితు లకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరి స్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా ఎస్పీతో మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఫోన్లో మాట్లాడి ఎప్పటిక ప్పుడు పరిస్థితిని తెలుసుకుటున్నారు.



# లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేటట్లు అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అమరచింత, మార్చి 31, (నినాదం):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు పడేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండ లంలోని బాల కిష్టాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నిర్మాణ బిల్లులు సమయానికి జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలోని ఉచిత డయాలిసిస్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ముందుగా దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగా డయాలిసిస్ సౌకర్యం అందుబాటులో ఉండటం చాలా సౌకర్యంగా మారిందని రోగులు కలెక్టర్ కు తెలియజేశారు. రోగులకు అవ సరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా మరుగు దొడ్డి (టాయిలెట్) సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పీడీ విఠోబా, తహసిల్దార్ జె కే మోహన్, ఎంపీడీవో, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్ అధికారులు తదితరులు ఉన్నారు.



# నాగారంలో బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికోత్సవం

**కీసర, మార్చి 31, (నినాదం)** కీసర సర్కిల్, నాగారం డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికో త్సవ మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. సంప్రదాయ అలం కరణలతో అలరారుతున్న ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి సన్మా నించారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు గూడూరు ఆంజనేయులు గౌడ్, పంగ హరిబా బుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఎ. మల్లేష్, కె. లింగం, ఎ. ఉషయ్య, ఎ. ఆంజనేయులు, పంగ శ్రీహరి, పరమేష్, ఎ. బాబు, కె. రవి, ఎ. వామన్ రావు, నిమ్మల కృష్ణ, బాబు రావు, అశోక్, లింగం, కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా కౌకుంట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించ డంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు భక్తి భావంతో నిర్వహించబడుతు న్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటూ భక్తి పరవశంలో మునిగిపోతున్నారు. ఈ ఉత్సవాలతో నాగారం డివిజన్ అంతటా ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు.

# లబ్ధిదారులకు (సిఎంఆర్ఎఫ్) చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 31 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన అర్హులైన పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో బాధితులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి పరి స్థితిని వివరించారు. అందుకు కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సిఎంఆర్ఎఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. వాటిలో భాగంగా నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగు లకు రూ.19వేలు, బాచుపల్లికి చెందిన వాసుదేవ రెడ్డి పోలీస్ కు 60వేలు, రాజేశ్వర్ రెడ్డి అడ్డు కు 60వేలు, పోచారం కీర్తి కి 44.500/- వేలు సూరారంకు చెందిన యలం వినోదకు రూ. 60వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని



ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంలో మహిళలు రూ.290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (నినాదం)** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ద్వారా తెలంగాణలో మహిళలు ఇప్పటివ రకు రూ.290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు.మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన తర్వాత మహిళలు

బస్సుల్లో ప్రయాణించి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మహిళలు బస్సుల్లో సుమారు





రూ.290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని కలెక్టర్ తెలిపారు. తద్వారా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి మార్చి 29 నాటికి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఇది మహిళలకు కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే మహా యజ్ఞమని చెప్పారు. మహిళా సాధికారత దిశగా ఇది పెద్ద అడుగు అని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్ పలువురు మహిళలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మహిళలు ఇతర అధికా రులు తదితరులు పాల్గొన్నారు

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే!

సంపాదకీయం

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్టా□ల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క□రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సవి□క్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న విక□తాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# పోరాట యోధుడు పాపన్న గౌడ్



20 యేళ్ల వయసులోనే దోపిడీ పాలన పై తిరుగుబాటుకు తెర లేపిన యువ కెరాటం.

సబ్బండ వర్గాలను సంఘటితం చేసి పోరాటం నేర్పిన పెత్తందార్ల పాలిట సింహ స్వప్నం.

ప్రపంచాన్ని గడగడలాడించిన మొఘల్
సామ్రాజ్యాన్ని మట్టి కరిపించిన
వీరత్వం.
గడీల కోటలను బద్దలు కొట్టి , సామ్రా
జ్యావాదులను తరిమికొట్టి నిరుపేదలకు
పంచిన సాహసం.
హిందూ ధర్మ రక్షణకై పోరాడిన భరత
మాత ముద్దుబిడ్డ శివాజీకి ఏం మాత్రం
తీసిపోని అలుపెరగని యుద్ధ నైపుణ్యం
తన స్వంతం.
పూలే కంటే ముందు సామాజిక
న్యాయం కోసం గొంతెత్తిన ధిక్కార
స్వరం.
చక్రవర్తులు సైతం ఆశ్చర్యానికి గురి
అయిన రాజనీతి తనకు కంఠమాహేశ్వ
రుడు ఇచ్చిన వరం.
బహుజన జాతులను ఏకం చేసిన గొప్ప
ఘనతకు నిదర్శనం తన జీవితం.
ప్రపంచా దేశాల్లో లండన్
మ్యూజియంలో ఏర్పాటు చేసిన
విగ్రహం తన చరిత్రకు ఉన్న
గొప్పతనం.
అగ్రవర్ణ అధిపత్యపు కోరల నడుమ
వివక్షతో కొట్టుమిట్టాడుతున్న పడి
లేచిన కెరటంలా ఎగసిపడుతున్న జాతి
జాగృతం
చరితార్థుడు అని అందరికి తెలిసిన
చరిత్రను పాతరేయాలని చూసిన వాళ్ల
భరతం పట్టేందుకు బయలుదేరిన గౌడ
యువ చైతన్యం
గౌడ జాతి నేడు అన్ని రంగాల్లో
అరుదైన స్థానంలో ఉండేలా కార్యాచ
రణ తథ్యం
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘన
కీర్తిని ప్రపంచానికి తెలియజేసేలా
ఎదగడం మన గౌడ జాతి లక్ష్యం
పాపన్న గౌడ్ ఆశయాల సాధనకై
అందరం ఒక్కటై ముందుకు నడిచేలా
ఉండాలి మన కృషి.
ఇదే పాపన్న గౌడ్ అందించే ఘన
నివాళి.

**ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి(ఆత్మ బలిదానం దివాస్)సందర్భంగా**

**వంశీకృష్ణ గౌడ్.బండి**
**రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు**
**సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం**
**తెలంగాణ రాష్ట్రం**
**8688063096**



## కూకట్‌పల్లిలో దారుణ ఘటన

హైదరాబాద్, నినాదం: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

### అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

**గౌహతి, (నినాదం):** త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మ□తి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్టా□ల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

### హర్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

### ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా`ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్‌జర్నల' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహాన్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. □ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**న్యూఢిల్లీ,మార్చి31(నినాదం):** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీక□ష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామక□ష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీక□ష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు.

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ క□ష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

**హైదరాబాద్, నినాదం:** ప్రజా పాలన `ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన `ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామక□ష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్క□తిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు.

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

**పాట్నా, నినాదం:** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోవి□టర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్ప□హ తప్పిపోడిపోయిన ద□శ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

### అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆరఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. వి□రు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆరఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువ□స్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.



# మిల్లెట్స్‌తో ఎంతో మేలు

**వేసవిలో శరీరానికి ఎంతో మేలు చేసే మిల్లెట్లు.. కచ్చితంగా రోజూ తీసుకోవాల్సిందే.. ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలను తీసుకోవడం, శరీరాన్ని సిద్ధం చేయడం అవసరంగా మారింది. చాలా మంది తీసుకునే ఆహారం శరీర అంతర్గత ఉష్ణోగ్రతపై ప్రభావం చూపడంతోపాటు, రికార్డు స్థాయిలో పెరుగుతున్న వేడిని తట్టుకునే సామర్థ్యాన్ని కూడా నిర్ణయిస్తుంది.**



ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలను తీసుకోవడం, శరీరాన్ని సిద్ధం చేయడం అవసరంగా మారింది. చాలా మంది తీసుకునే ఆహారం శరీర అంతర్గత ఉష్ణోగ్రతపై ప్రభావం చూపడంతోపాటు, రికార్డు స్థాయిలో పెరుగుతున్న వేడిని తట్టుకునే సామర్థ్యాన్ని కూడా నిర్ణయిస్తుంది. భారతీయ వేసవి కాలాలు శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అందువల్ల ముందస్తు జాగ్రత్తగా జొన్నలు, రాగులు వంటి మిల్లెట్లను ఆహారంలో చేర్చడం అవసరం. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందించడంతో పాటు, మాక్రో, మైక్రో పోషకాలతో శరీరాన్ని పోషిస్తాయి. అంతేకాకుండా వేసవిలో మిల్లెట్ల వినియోగం పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ఇవి తక్కువ కాలంలో పెరిగే పంటలు కావడంతో పాటు, తక్కువ నీటితో పెరుగుతాయి. పోషకాల సమృద్ధిగా ఉన్న ఈ ధాన్యాలు వేడిని తగ్గించడంలో సహాయపడటంతో పాటు, వేసవిలో సాధారణంగా కనిపించే అలసట సమస్యను కూడా తగ్గిస్తాయి.

**శరీరానికి చలువ చేస్తాయి..**

సాధారణంగా మిల్లెట్లు శీతాకాలంతో సంబంధం ఉన్నవిగా భావించినప్పటికీ, కొన్ని రకాల మిల్లెట్లు సహజంగా చల్లదనాన్ని కలిగించే లక్షణాలు కలిగి ఉంటాయి. సరైన మిల్లెట్లను ఎంచుకుంటే శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటం, వేసవి అలసటను తగ్గించడం సాధ్యమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మిల్లెట్లు అధిక ఫైబర్, తేమను అందిస్తాయి. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. వేసవిలో వేడి కారణంగా జీర్ణక్రియ మందగించడం సాధారణం. ఈ నేపథ్యంలో మిల్లెట్లు తీసుకోవడం ప్రయోజనకరం. పరిశోధనలు కూడా మిల్లెట్ల వినియోగం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నాయి. వేసవిలో తీసుకోదగిన ఉత్తమ మిల్లెట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**రాగులు, జొన్నలు, ఊదలు..**

వేసవిలో తీసుకోవాల్సిన ఉత్తమ మిల్లెట్లలో రాగి ముఖ్యమైనది. గాఢ రంగులో ఉండటం వల్ల దీనిని హీటింగ్ ఫుడ్ గా భావిస్తారు. అయితే వాస్తవానికి ఇది శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉండటంతో వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది. రాగి అంబలి, రాగి మాల్ట్ రూపంలో తీసుకోవడం మంచిది. అలాగే రాగితో ఇడ్లీ, దోశలు తయారు చేసుకోవచ్చు. జొన్నలు కూడా వేసవికి అనుకూలమైన ధాన్యం. ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచవు. పొటాషియం, ఫాస్పరస్ అధికంగా ఉండటం వల్ల చెమట ద్వారా కోల్పోయే ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేస్తాయి. జొన్న రోటీలు లేదా భాక్రీల రూపంలో తీసుకుంటే మంచిది. పెరుగు లేదా కీరదోస రైతాతో కలిపి తీసుకుంటే మరింత చల్లదనాన్ని ఇస్తుంది.

## యువతలో పెరుగుతున్న

# నిద్రలేమి సమస్య..

## జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు తప్పవు

**బిజీ జీవనశైలి, కఠినమైన డెడ్‌లైన్లు, టెక్నాలజీ అధిక వినియోగం, చదువు, సామాజిక ఒత్తిళ్లు నిద్ర నాణ్యతను, పరిమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో నిద్రలేమి సమస్య రోజురోజుకీ పెరుగుతోంది. చాలా మంది అవసరమైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర పనులను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు ప్రతి ముగ్గురిలో ఒకరికి ఇన్సోమ్నియా (నిద్రలేమి) లక్షణాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.**



మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. పురుషులలో 29% మంది నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటే, మహిళల్లో అది 38% వరకు ఉంది. చిన్న సమస్యగా తీసుకునే నిద్రలేమి వాస్తవానికి పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒక్కరోజు సరైన నిద్ర లేకపోయినా దాని ప్రభావం వెంటనే కనిపిస్తుంది. దృష్టి లోపం, ఏకాగ్రత తగ్గడం, చిరాకు, ఒత్తిడి పెరగడం, తలనొప్పులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, రోడ్డు ప్రమాదాలు వంటి భద్రతా సమస్యలు కూడా పెరుగుతాయి.

**అధిక బరువు, టైప్ 2 డయాబెటిస్..**

దీర్ఘకాలంగా రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, హార్ట్ అటాక్, స్ట్రోక్ వంటి సమస్యలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. నిద్ర శరీరంలోని రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా మెటబాలిక్ సమస్యలపైనా నిద్ర ప్రభావం చూపుతుంది. ఆకలిని నియంత్రించే గ్రెలిన్, లెప్టిన్ హార్మోన్ల సమతుల్యత నిద్రపై ఆధారపడి ఉంటుంది. నిద్రలేమి వల్ల ఆకలి పెరగడం, బరువు పెరగడం, స్థూలకాయం, టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిద్రలేమి రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది. నిద్ర సమయంలో శరీరం సైటోకైన్స్ అనే పదార్థాలను ఉత్పత్తి చేస్తుంది, ఇవి ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనేందుకు అవసరం. సరైన నిద్ర లేకపోతే జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు సులభంగా వస్తాయి, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది.

**మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం..**

మానసిక ఆరోగ్యంపై కూడా నిద్ర ప్రభావం గణనీయంగా ఉంటుంది. నిద్రలేమి డిప్రెషన్, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి సమస్యలను పెంచుతుంది. ఇదే సమయంలో ఈ మానసిక సమస్యలు కూడా నిద్రను దెబ్బతీస్తాయి. ఇక మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం. నిద్ర సమయంలో మెదడులోని టాక్సిన్లు, ముఖ్యంగా అల్జీమర్స్‌కు కారణమయ్యే బీటా-అమైలాయిడ్ తొలగించబడుతుంది. సరైన నిద్ర లేకపోతే ఈ ప్రక్రియ దెబ్బతిని న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ప్రజల ఆరోగ్యంపైనా నిద్ర ప్రభావం ఉంది. హార్మోన్ల ఉత్పత్తి సరైన స్థాయిలో ఉండాలంటే మంచి నిద్ర అవసరం. దీర్ఘకాల నిద్రలేమి వల్ల పురుషులు, మహిళల్లో ఫెర్టిలిటీ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా నిద్ర నాణ్యత తగ్గిందని గుర్తించే లక్షణాలు కూడా ఉన్నాయి. ఉదయం లేవగానే అలసటగా ఉండటం, తలనొప్పులు, చిరాకు, ఏకాగ్రత లోపం, ఆకలి పెరగడం, కళ్ల కింద నల్లటి వలయాలు, నిద్రపట్టకపోవడం, మధ్యలో మేలుకోవడం, పగటి సమయంలో అధిక నిద్ర రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కనుక నిద్ర నాణ్యతను మెరుగుపరుచుకోవడం చాలా అవసరమని వైద్యులు చెబుతున్నారు.

**సూచనలు పాటించాలి..**

నిద్ర నాణ్యత మెరుగుపరచడానికి కొన్ని సులభమైన సూచనలు పాటించాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోవాలి. గది చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూడాలి. పడుకునే ముందు ఒక గంటపాటు మొబైల్, టీవీ వాడకం తగ్గించాలి. రాత్రి సమయంలో ఎక్కువగా తినడం, కాఫీ, మద్యం తీసుకోవడం మానుకోవాలి. ధ్యానం, యోగా వంటి రిలాక్సేషన్ పద్ధతులు ఉపయోగపడతాయి. నియమిత వ్యాయామం కూడా నిద్రకు సహాయపడుతుంది. నిద్రను నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. రోజువారీ పనితీరు మెరుగుపడాలంటేనే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కూడా సరైన నిద్ర చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

# వాకింగ్‌తో డయాబెటిస్ కంట్రోల్

దయాబెటిస్‌ను కంట్రోల్లో ఉంచడానికి ఏం చేయాలని ఆలోచిస్తున్నారా? పెద్దగా రిస్క్ అవసరం లేని సింపుల్ మెథడ్ ఒకటుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఏంటంటే.. ప్రతీసారి భోజనం తర్వాత జస్ట్ 10 నిమిషాలు వాకింగ్ చేయడం. దీనివల్ల కండరాలు యాక్టివేట్ అయి, రక్తంలోని గ్లూకోజ్‌ను ఇన్సులిన్ సహాయం లేకుండానే గ్రహిస్తాయని చెబుతున్నారు. అదే సమయంలో కాలేయం గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గించి, రక్తంలో చక్కెరస్థాయిల పెరగకుండా నియంత్రిస్తుంది. దీంతోపాటు ఇంకా ఏయే బెనిఫిట్స్ ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

భోజనం తర్వాత వాకింగ్ పోస్ట్‌ప్రాండియల్ గ్లైసీమియా(భోజనం తర్వాత చక్కెర పెరుగుదల)ను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. ఈ ప్రభావం ఆరోగ్యవంతుల నుంచి ప్రీడయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ బాధితుల వరకు ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. అయితే ఇక్కడ టైమింగ్ కూడా చాలా ముఖ్యం. భోజనం ముగిసిన 60 నుంచి 90 నిమిషాలలోపు మాత్రమే నడక ప్రారంభించడం ఉత్తమం అంటున్నారు హెల్త్ ఎక్స్‌పర్ట్స్. ఎందుకంటే తిన్నతర్వాత వెంటనే లేదా త్వరగా నడవడంవల్ల గ్లూకోజ్ పీక్ స్థాయిని మరింత సమర్థవంతంగా తగ్గించవచ్చు. అయితే దీర్ఘకాలిక నియంత్రణ కోసం భోజనం తర్వాత 20 నుంచి 30 నిమిషాలోపు నడక ప్రారంభించడం మంచి ఫలితాన్ని ఇస్తుందంటున్నారు నిపుణులు. పెద్ద పెద్ద వ్యాయామాలు, జిమ్‌లో వర్కవుట్‌లు లేకుండానే ఈ విధంగా పదినిమిషాల నడకతో మధుమేహాన్ని కంట్రోల్ చేసుకోవచ్చు.






## దేశంలో సగటు డేటా వినియోగం

# నెలకు 31 జీబీ

దేశంలో మొబైల్ డేటా వినియోగం వేగంగా పెరుగుతోంది. 2025లో నెలవారీ సగటు వినియోగం 31జీబీగా ఉందని ప్రముఖ టెలికాం గేర్ తయారీ సంస్థ నోకియా వెల్లడించింది. 2024లో మొబైల్ డేటా వినియోగం 27.5 జీబీ అని పేర్కొంది. ఈ మేరకు వార్షిక మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్ 13వ ఎడిషన్‌ను విడుదల చేసింది. దేశంలో 5జీ డేటా వినియోగం గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగిందని పేర్కొంది. 2025లో నెలకు 12.9 ఎక్సాబైట్స్ (EB) (100 కోట్ల జీబీ 1 ఎక్సాబైట్‌తో సమానం) డేటాను వినియోగించినట్లు నోకియా వెల్లడించింది. దేశంలో మొత్తం మొబైల్ బ్రాండ్ ట్రాఫిక్‌లో 5జీ వాటా 47 శాతంగా ఉందని నోకియా తెలిపింది. గడిచిన ఐదేళ్లలో మొబైల్ డేటా వినియోగంలో 18 శాతం వార్షిక వృద్ధి నమోదవుతోందని పేర్కొంది. ఏఐ అప్లికేషన్ల వినియోగం, 4K వీడియో స్ట్రీమింగ్, క్లౌడ్ గేమింగ్ కారణంగా డేటా వినియోగం పెరుగుతోందని నోకియా తన నివేదికలో పేర్కొంది. 2025లో మొత్తం డేటా వినియోగం నెలకు 27 ఎక్సాబైట్లు దాటిందని తెలిపింది.

ప్రపంచంలో రెండో అతిపెద్ద 5జీ సబ్‌స్క్రైబర్ బేస్ కలిగిన దేశంగా భారత్ అవతరించిందని నోకియా వెల్లడించింది. 5జీ డేటా వినియోగంలోనూ, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విషయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా భారత్ రెండో స్థానంలో ఉందని తెలిపింది. మొత్తం 5జీ డేటా వినియోగంలో ఫిక్స్‌డ్



వైర్‌లెస్ యాక్సెస్ వాటా 25 శాతం దాటిందని తెలిపింది. దేశంలో మొబైల్ డేటా వినియోగం సరికొత్త దశకు చేరిన వేళ.. దేశీయ టెలికాం కంపెనీలకు అత్యాధునిక మౌలిక సదుపాయాలను అందించేందుకు నోకియా కట్టుబడి ఉందని కంపెనీ భారత మేనేజర్ విభా మెహ్రా తెలిపారు. 2031 నాటికి దేశంలో 5జీ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 100 కోట్ల మైలురాయి దాటుతుందని నోకియా అంచనా వేసింది.

## చైనా యూజర్లకు

# యాపిల్ ఏఐ ఫీచర్!

## అనుమతులకు ముందే..

ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ కొత్తగా అభివృద్ధి చేసిన ఓ ఏఐ ఫీచర్ ఇటీవల చైనా యూజర్లకు కొంతసేపు అందుబాటులోకి వచ్చింది. అయితే, రెగ్యులేటరీ అనుమతులకు ముందే అక్కడి వినియోగదారుల ఫోన్లలో ఈ ఫీచర్ ప్రత్యక్షమవడం చర్చకు దారితీసింది. పొరబాటును గ్రహించిన యాపిల్.. తక్షణమే దాన్ని తొలగించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాలోని యూజర్లకు యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అలీబాబా కంపెనీతో కలిసి అమెరికా టెక్ సంస్థ కొంతకాలంగా పనిచేస్తోంది. అయితే, విదేశీ ఏఐ సాంకేతికతపై ఉన్న ఆంక్షల కారణంగా చైనా సైబర్‌స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఈ ఫీచర్‌కు రెగ్యులేటరీ అనుమతులు లభించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. మరోవైపు హువావే, షావోమీ వంటి కంపెనీలు ఇప్పటికే చైనాలో తమ కస్టమర్లకు ఏఐ ఫీచర్లను అందుబాటులోకి తేవడం యాపిల్‌కు మరింత ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ క్రమంలోనే ఇటీవల కొంతమంది చైనీస్ యూజర్ల ఐఫోన్లలో యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్ ప్రత్యక్షమవడం చర్చనీయాంశ




మైంది. తమ సెట్టింగ్స్ యాప్‌లో ఈ ఫీచర్ యాక్టివ్‌లో ఉన్నట్లు యూజర్లు గుర్తించి సోషల్‌మీడియాలో పోస్టులు చేశారు. దీంతో ఇదికాస్తా వైరల్‌గా మారింది. దీంతో వెంటనే అప్రమత్తమైన యాపిల్.. ఈ ఫీచర్‌ను ఆఫ్‌లైన్‌కు తెచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. కాగా.. ఈ ఇంటెలిజెన్స్ ఫీచర్ భారత్‌లో గతేడాది నుంచి అందుబాటులోకి వచ్చింది. మరోవైపు, యాపిల్ కొత్తగా అప్‌గ్రేడ్ చేస్తోన్న ఏఐ-ఆధారిత సిరి ఫీచర్ కోసం యూజర్లు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కోడ్ నేమ్ 'కాంపో' పేరుతో టెస్టింగ్ దశలో ఉంది. ఈ ఫీచర్‌ను జూన్‌లో విడుదల చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా తగ్గిన ఇళ్ల అమ్మకాలు

భారత రియల్ ఎస్టేట్ రంగంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న జోరుకు బ్రేకులు పడ్డాయి. గడిచిన 18 త్రైమాసికాల్లో ఎప్పుడూ లేని విధంగా.. 2026 జనవరి-మార్చి కాలంలో దేశంలోని టాప్-9 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు లక్ష యూనిట్ల కంటే దిగువకు పడిపోయాయి. ఇళ్ల అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 13 శాతం క్షీణించి 98,761 యూనిట్లకు పరిమితమయ్యాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్ ప్రాప్‌ఈక్విటీ డేటా వెల్లడించింది. ఈ తగ్గుదల కేవలం డిమాండ్ లేకపోవడం వల్ల కాదంటున్నారు విశ్లేషకులు. ప్రధానంగా సప్లై కొరత అమ్మకాలు తగ్గటానికి కారణమని రిపోర్ట్ చెబుతోంది. కొత్త ప్రాజెక్టుల లాంచ్‌లు గతేడాదితో పోలిస్తే 19 శాతం తగ్గి 92,411 యూనిట్లకు పడిపోయాయి. అంటే కొనేవారు ఉన్నా.. మార్కెట్లోకి కొత్త ఇళ్ల ప్రాజెక్టులు




రాకపోవటం వల్ల అమ్మకాలు తగ్గాయి. అయితే ఈ గందరగోళంలోనూ బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ నగరాలు మాత్రం పాజిటివ్ గ్రోత్‌తో దూసుకుపోతున్నాయి. బెంగళూరు 17,991 యూనిట్లతో దేశంలోనే టాప్ సెల్లింగ్ మార్కెట్‌గా నిలిచింది.




## ఇండిగో నూతన సీఈవోగా

# విలియం వాల్ష్

**న్యూఢిల్లీ, నినాదం:** దేశంలో అతిపెద్ద ఎయిర్ లైన్స్ సంస్థ ఇండిగో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా విలియం వాల్ష్ నియమితులయ్యారు. 2026, ఆగష్టు 3న ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని మంగళవారం (మార్చి 31) ఇండిగో ఎయిర్ లైన్స్ అధికారికంగా వెల్లడించింది. గతంలో బ్రిటిష్ ఎయిర్‌వేస్ చీఫ్‌గా పనిచేసిన వాల్ష్.. పీటర్ ఎల్బర్స్ స్థానంలో ఇండిగో నూతన సీఈవోగా అపాయింట్ అయ్యారు. ఇండిగో సంక్షోభం కారణంగా పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇండిగోకు నాయకత్వం వహించే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఇండిగోకు బలమైన పునాది, గొప్ప పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. సంస్థలోని సహోద్యోగులతో కలిసి పనిచేసి, భాగస్వాములందరికీ సహకారం , సుస్థిరమైన విలువను అందించే సంస్కృతిని నిర్మించడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నానని అన్నారు. విలియం వాల్ష్ నియామకంపై ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా మాట్లాడుతూ.. విలియం వాల్ష్ ఇండిగోకు సారథ్యం వహించనున్నందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు. ఆయనకు పలు విమానయాన సంస్థలలో పని చేసిన నాయకత్వ అనుభవం ఉందన్నారు. భారీ స్థాయి విమానయాన కార్యకలాపాలను నిర్వహించడంలో, సంక్లిష్టమైన మార్కెట్ పరిస్థితులను ఎదుర్కోవడంలో ఆయన దిట్ట అని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో ఒకటైన ఈ రంగంలో ఆయన నియామకం ఇండిగోకు ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.




# 80.4 శాతానికి ద్రవ్యలోటు

## ఫిబ్రవరి చివరికి రూ.12.52 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నినాదం:** కేంద్ర ద్రవ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి చివరికి రూ.12.52 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ద్రవ్యలోటు లక్ష్యంలో 80.4 శాతానికి సమానం. కానీ, అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ద్రవ్యలోటు పూర్తి ఆర్థిక సంవత్సరం లక్ష్యంలో 85.8 శాతంగా ఉండడం గమనించవచ్చు. 2025-26 జీడీపీలో ద్రవ్యలోటు 4.4 శాతం (రూ.15.58 లక్షల కోట్లు)గా ఉంటుందన్నది కేంద్ర ప్రభుత్వం అంచనా. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) విడుదల చేసిన డేటా ప్రకారం.. కేంద్రానికి రూ.27.91 లక్షల కోట్ల ఆదాయం ఫిబ్రవరి చివరికి నాటికి వచ్చింది. పూర్తి ఆర్థిక సంవత్సరం లక్ష్యంలో ఫిబ్రవరి నాటికి 82 శాతం సమకూరింది. రూ.21.45 లక్షల కోట్లు పన్నుల రూపంలో, రూ.5.8 లక్షల కోట్లు పన్నేతర రూపంలో వచ్చింది.



# 3 వేరియంట్లలో టీవీఎస్ కొత్త అపాచీ

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ కంపెనీ 2026 అపాచీ ఆర్‌టీఆర్ 160 4Vని దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. టాప్ వేరియంట్లలో ఉండే ఫీచర్లను స్టాండర్డ్‌గా తీసుకొచ్చారు. కొత్త అపాచీ ప్రారంభ ధరను రూ.1.25 లక్షలుగా (ఎక్స్-షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠంగా రూ.1.37 లక్షల వరకు ఉంటుంది. కొత్త అపాచీలో ఎల్ఈడీ డీఆర్ఎల్స్‌తో కూడిన క్లాస్-డి ప్రాజెక్టర్ హెడ్‌ల్యాంప్ ఉంది. అసిస్ట్ అండ్ స్లిప్పర్ క్లచ్ స్టాండర్డ్‌గా అన్ని వేరియంట్లలోనూ అందిస్తున్నారు.

కొత్త అపాచీ మొత్తం మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. ఎంట్రీ లెవల్ మోడల్ సింగిల్ ఛానెల్ ఏబీఎస్, టెలిస్కోపిక్ ఫోర్క్స్, డిజిటల్ ఎల్ఈడీ క్లస్టర్‌తో వస్తోంది. మ్యాటీ బ్లాక్, రేసింగ్ రెడ్ రంగుల్లో లభ్యమవుతుంది. మిడ్ లెవల్ వేరియంట్ డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్, అప్‌సైడ్ డౌన్ ఫోర్క్‌తో వస్తోంది. దీనిధర రూ.1.31 లక్షలుగా నిర్ణయించారు. మ్యాటీ బ్లాక్, గ్రానైట్ గ్రే, పెరల్ వైట్ రంగుల్లో లభిస్తుంది. టాప్ ఎండ్ మోడల్ టీఎఫ్‌టీ వేరియంట్ 5 అంగుళాల టీఎఫ్‌టీ స్క్రీన్, ట్రాక్షన్ కంట్రోల్ ఫీచర్‌తో వస్తోంది. ఇది మ్యాటీ బ్లాక్, రేసింగ్ రెడ్, మెరైన్ బ్లూ రంగుల్లో లభిస్తుంది.

ఇక ఇంజిన్ విషయానికొస్తే అపాచీ ఆర్‌టీఆర్ 160 4వీలో 159.7 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఇచ్చారు. ఇందులో రెండు రైడింగ్ మోడల్‌లు ఉంటాయి. స్పోర్ట్ మోడ్‌లో 9600 ఆర్‌పీఎం వద్ద 17.6 హెచ్‌పీ పవర్‌ను, 7500 ఆర్‌పీఎం వద్ద 14.74 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అర్బన్, రెయిన్ మోడ్‌లో 8650 ఆర్‌పీఎం వద్ద 15.6 హెచ్‌పీ పవర్‌ను, 7250 ఆర్‌పీఎం వద్ద 14.1 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

## ఘనంగా నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు



**అల్వాల్, మార్చి 31(నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధి కొంపల్లి రోడ్డులో ఉన్న నారాయణ పాఠశాలలో ప్రైమరీ మరియు ప్రీ ప్రైమరీ మంగళవారం ఉపాధ్యాయులు,తల్లి తండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు 2025-26 విద్య సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు సాధించిన విజయాలు,నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల ఎ.జి.ఎం పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జాస్మిన్ మాథ్యూస్, కో ఆర్డినేటర్ దీప్తి,అంబికా, వైస్ ప్రిన్సిపాల్స్ మౌనిక,పావని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెమోంటోలు అందజేశారు.

## మూడు నెలల సన్నబియ్యం ఒకేసారి పంపిణీ



**అల్వాల్, మార్చి 31(నినాదం):** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు. జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్‌కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి తెలిపారు. జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి. లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి.అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అల్వాల్‌లో పోలీస్ విజిబుల్ డ్రైవ్

### ఆలయ భద్రతపై ప్రత్యేక దృష్టి



**అల్వాల్, మార్చి 31(నినాదం):** అల్వాల్ పోలీస్ విజిబుల్ డ్రైవ్‌లో భాగంగా సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా ఈ డ్రైవ్ నిర్వహించారు.అల్వాల్ ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ తరుణ్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. ఆలయంలోని స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, వారికి అన్ని విధాల సహకరించేలా ఉండేలా, తీసుకోవాల్సిన చర్యలపై నిర్వాహకులకు జాగ్రత్తలు తెలియచేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తగిన సదుపాయాలు కల్పించాలని, కార్యక్రమాల సమయంలో క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదే విధంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలనిఎస్‌హెచ్ఓసూచించారు.కార్యక్రమాలు సజావుగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా పోలీసులు నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ ప్రశాంత్ తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాధిద్దాం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్






**వికారాబాద్, మార్చి 31(నినాదం):** రాజకీయాలకు అతీతంగా వికారాబాద్ అభివృద్ధికి కృషి చేద్దామని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రాజకీయం కేవలం ఎన్నికల సమయానికే పరిమితం చేద్దామని అభివృద్ధిని సమిష్టి కృషితో సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆధ్వ ర్యంలో జరిగిన వికారాబాద్ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశంలో ఎక్స్ అఫిషియో హోదాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు వికారాబాద్ పట్టణ పరిధిలోని నారాయణ పూర్ లో వంద ఎకరాల్లో టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి చేసి నాలుగు వేల మంది మహిళలకు ఉపాధి కల్పించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని అన్నారు. తిరిగి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధి ప్రజలకు అవసరమైన మౌలిక మౌలిక వసతుల కల్పించడానికి ప్రభుత్వంతో చర్చించి అవసరమైన నిధుల మంజూరీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వికారాబాద్ మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చి దిద్దాలని అన్నారు. వికారాబాద్ అభివృద్ధి పై తన మార్క్ ఉండే విధంగా పాటుపడుతానని అన్నారు. చిన్న వయసులోనే తన కూతురు అనన్య ఛైర్పర్సన్ గా ఎన్నికైనందుకు ఆమెను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా మొదటి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకుగాను పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వికారాబాద్ ప్రాంతానికి సాగునీటి కోసం ప్రాణహిత చేవెళ్ళ పాలమూరు రాంగారెడ్డి పథకానికి శ్రీకారం చుడితే గత ప్రభుత్వం తుంగలో తొక్కిందని పునప్రారంభానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. టియు ఎఫ్ ఐ డి సీ నిధులు 60 కోట్లు మంజూరైయ్యాని చెప్పారు. హెచ్ ఎం డి ఏ నిధులు 270 కోట్ల రూపాయల నిధులు త్వరలో మంజూరీ కానున్నట్లు తెలిపారు. అనంతగిరి పర్యాటక కేంద్రాన్ని 1000 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఛైర్పర్సన్ అనన్య మాట్లాడుతూ వార్డు సభ్యులు చెప్పిన సమస్యలంటిని వ్యక్తిగతంగా నమోదు చేసుకున్నానని అన్నారు. ప్రతి వార్డులో పర్యటించి సమస్య ప్రాధాన్యతను బట్టి పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్, కమీషనర్ విక్రం సింహా రెడ్డి, వార్డుల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా ఇంటికి చేరడమే అర్రైవ్ అలైవ్ లక్ష్యం





### ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

**వికారాబాద్, మార్చి 31(నినాదం ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్రైవ్ అలైవ్, డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి, పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఏలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం అర్రైవ్ అలైవ్ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తుచ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, అందుకే డ్రైవర్ల కోసం ఈ ఉచిత కంటి పరీక్షల శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఎంవీఐ వసంత్, కొడంగల్ వైస్ చైర్మన్ శంకర్, స్థానిక కౌన్సెలర్లు, పోలీస్ సిబ్బంది, యువత, వాహనదారులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

### ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్




**వికారాబాద్, మార్చి 31(నినాదం):** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ అన్నారు. వికారాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ పొందిన జి. చంద్రయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవి విరమణ పొందిన చంద్రయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘంగా 38 సంవత్సరాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలు అందించిన చంద్రయ్య సేవలను కొనియాడారు. పోలీస్ విభాగంలో ఎలాంటి రిమార్క్ లేకుండా, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించడం అనేది చాలా కఠినమైన విషయమని, అది కేవలం వృత్తి పట్ల నిబద్ధత ఉన్నవారికే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవను ఆదర్శంగా తీసుకోవాలని తోటి సిబ్బందికి సూచించారు. ఇకపై ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, ప్రశాంతమైన జీవనం గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు వేడుకలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ సరోజా, ఆర్ఐ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ తో పాటు పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు



**ఎల్బీనగర్, మార్చి 31(నినాదం):** హనుమాన్ జయంతి శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎల్బీనగర్ జోన్ ఎడిషనల్ డిసిపి కోటేశ్వరరావు అన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహణకు సంబంధించి నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలో ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచన చేశారు. నిర్వాహకుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ వనస్థలిపురం ఏసీపిలు కృష్ణయ్య, కాశిరెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, సీఐలు వినోద్ కుమార్, నాగరాజుగౌడ్, రవిబాబు, సైదులు, శ్రీశైలం, మక్బూల్ జానీ, ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికి స్థానం



**అల్వాల్, మార్చి 31(నినాదం):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అల్వాల్ కు చెందిన ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, మల్కాజిగిరి ఎంపీ ఈటెలరాజేందర్ కు కు శ్రీనివాస్ వర్మ. చింతల మాణిక్య రెడ్డి. కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో పాటు రాష్ట్రంలోనూ బిజెపి విజయమే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే బిజెపి కార్యవర్గ సభ్యులుగా గోపు రమణారెడ్డి, మన్మధ రెడ్డిలకు అవకాశం కల్పించింది.

## ఔషధ భద్రతపై పరిశోధన-గీతం స్కాలర్‌కు పీహెచ్.డీ



**పటాన్చెరు, మార్చి 31 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి జె. వెంకట రమణా రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'విశ్లేషణాత్మక పద్ధతుల ద్వారా ఔషధ పదార్థాలలో జన్యు విష మలినాలను అంచనా' వేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్రబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమణారెడ్డి చేసిన పరిశోధన, ఫార్మాస్యూటికల్ సమ్మేళనాలలో అతి తక్కువ స్థాయిలో ఉండే జన్యు విషపూరిత మలినాలను -- అంటే డీఎన్ఏను దెబ్బతీసి, తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే పదార్థాలను -- గుర్తించడానికి, అధునాతన, సున్నితమైన, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని వెల్లడించారు. ICH వీ7 మార్గదర్శకాల వంటి ప్రపంచ నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా, ఈ అధ్యయనం ఆర్మోడాఫినిల్, కోలెసెవెలామ్ హైడ్రోక్లోరైడ్ వంటి కీలక ఔషధాలను విశ్లేషించడానికి గ్యాస్ క్రోమాటోగ్రఫీ- మాస్ స్పెక్ట్రోమెట్రీ (జీసీ-ఎంఎస్), అయాన్ క్రోమోటోగ్రఫీ (ఐసీ) వంటి అధునాతన పద్ధతులను వినియోగిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన అత్యున్నత కచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తూనే, సరళమైన, పర్యావరణ హితమైన పద్ధతులకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ అధ్యయనం ఔషధ నాణ్యత నియంత్రణను గణనీయంగా బలోపేతం చేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన ఔషధ అభివృద్ధి పద్ధతులకు దోహదపడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ వెంకట రమణా రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి పథకం మొదటి వార్షికోత్సవ వేడుకలు





**మేడ్చల్ కలెక్టరేట్ ,మార్చి 31 (నినాదం):** తెలంగాణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళ ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకం మొదటి వార్షికోత్సవ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 290.27 కోట్ల మహిళా ప్రయాణికులు లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అల్వాల్ సఖి సెంటర్లో జిల్లాస్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళా ప్రయాణికులను, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సమాఖ్య లీడర్లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ప్రయాణికులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సమాఖ్య లీడర్స్ పాల్గొని వారి యొక్క అనుభవాలు ఉచిత ప్రయాణం ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్స్, సఖి స్టాప్, డి ఓ ఆఫీస్ స్టాప్, డిసిపియు స్టాప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఒకేసారి రేషన్ కార్డుదారులకి

## మూడు నెలల సన్నబియ్యం

### జిల్లా మేనేజర్ సుగుణ బాయ్ వెల్లడి



**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 31 (నినాదం):** జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు.జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (ఎం ఎల్ ఎస్) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి. లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతు తున్నాయన్నారు.అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**దుబ్బాక. ఏప్రిల్ 1(నినాదం):** దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైందని తెలిపారు. ఒక ఇంట్లో అమ్మాయి పెళ్లి చేయడం అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని కావడంతో, గతంలో అనేక కుటుంబాలు అప్పులు చేసి తీవ్ర ఇబ్బందులు పడేవని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా అలాంటి ఆర్థిక భారాన్ని తగ్గించి, పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ఈ ప్రభుత్వం అదే విధంగా పథకాన్ని కొనసాగిస్తూ, మరింత మందికి లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. అదేవిధంగా, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, విద్యుత్ కొరత వంటి అంశాలపై త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రిజర్వేషన్ విధానాన్ని ఎత్తివేయాలి

**ప్రతిభకు పట్టం కట్టాలి తప్ప కులం పేరుతో రిజర్వేషన్లు ఉండొద్దు**

**బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వక్క లంక శ్రీనివాసరావు**



**ఎల్బీనగర్, మార్చి 31(నినాదం):** రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేయాలని కింది జాతి పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్ లను ప్రభుత్వం తొలగించాలని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వక్క లంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఎంఆర్పిఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ బ్రాహ్మణులు దేవాలయాల్లో పూజలు చేయవద్దని ఒక సమావేశంలో మాట్లాడ డం అది బ్రాహ్మణులను కించపరచడమేనని సమాజం నాగరికత నేర్చుకోక ముందు నుండే బ్రాహ్మణుడి మాటను సమాజం గౌరవించిందని, ఆయన చెప్పిన మంచి రోజునే శుభకార్యాలను చేసుకుంటున్న సమాజం మనది అని అన్నారు. అలాంటి సమాజంలో జీవిస్తున్న మందకృష్ణ మాదిగ బ్రాహ్మణులను కించపరుస్తూ సర్వేజనా సుఖినోభవంతు అంటూ... తమ వృత్తి తాము చేసుకుంటున్న బ్రాహ్మణులు ఆ వృత్తిలో కొనసాగరాదని అనడం తగదని, అందుకే మాకు కడుపు మండి, రక్తం ఉడికి, రిజర్వేషన్లు ఎత్తివేయాలి అనే వ్యాఖ్యలు చేయవలసి వచ్చిందని...తక్షణమే మంద కృష్ణ మాదిగ తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని, యావత్ బ్రాహ్మణ సమాజానికి క్షమాపణ చెప్పి సమాజంలో తిరగాలని లేకపోతే బ్రాహ్మణ జాతి అతనికి తగిన బుద్ధి చెబుతుందని, హెచ్చరించారు. కులాలను అడ్డుపెట్టుకొని రిజర్వేషన్లు అనుభవిస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్న బ్రాహ్మణ కులాలను కించపరచినట్లు మాట్లాడడం క్షమించరాన్ని నేరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు... మంద కృష్ణ మాదిగ నువ్వు పుట్టినప్పుడు నీ జన్మ దినోత్సవాన్ని ఏరోజు చేయాలి అని, నీ పెళ్లి ఏ తేదీలో జరపాలని ముహూర్తం చూసి చెప్పినవాడు బ్రాహ్మణుడు కాదా, ఒక్కసారి ఆలోచించుకోవాలని, ఇలాంటి బుద్ధి తక్కువ మాటలు మాట్లాడితే సమాజం నీకు గుణపాఠం చెబుతుందని అన్నారు . ప్రజాసేవలో ఉన్న నీవు ప్రజలలో భాగంగా ఉన్న బ్రాహ్మణుల గురించి మాట్లాడడం నీ మూర్ఖత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ఇకనైనా మందకృష్ణ మాదిగ యావత్ బ్రాహ్మణ జాతికి క్షమాపణ చెప్పే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తమ ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తం చేస్తామని హెచ్చరించారు.

## గుర్రపు డెక్క తొలగించాలని డీసీకి వినతి



**ఎల్బీనగర్, మార్చి 31(నినాదం):** సరూర్ నగర్ చెరువులో గుర్రపు డెక్క బాగా పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువైందని, వెంటనే గుర్రపు నొక్కిన తొలగించాలని కోరుతూ సరూర్నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ కు గడ్డి అన్నారం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం సునీల్ బాబు మంగళవారము వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ బాబు మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం డివిజన్ ప్రజలు దోమల బెడదతో చాలా ఇబ్బందులు గురవుతున్నారు అని గుర్రపుడెక్కను రెండుమూడు వెహికల్స్ ను ఏర్పాటుచేసి అతి త్వరగా గుర్రపు డెక్క ను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించి ఇప్పుడు రెండు వెహికల్స్ నడుస్తున్నాయి అని ఇంకొక వెహికల్ కూడా తెప్పించేసి అతి త్వరలో తొలగించి దోమల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని భావనతో ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలపడం జరిగినది తెలిపారు.

‘తెలుగు వెలుగు’

# ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న యాదగిరి



హుస్నాబాద్, అక్కన్నపేట మార్చి 31(నినాదం):- అక్కన్నపేట మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సీనియర్ జోనగోని యాదగిరి గత 25 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అందిస్తున్న విశేష సేవలకు అరుదైన గుర్తింపు లభించింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయనను ‘ఉత్తమ అవార్డు’కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు రాజకుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు కరీంనగర్ లోని ఫిలిం భవన్ వేదికగా పురస్కార ప్రదానోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ యూట్యూబ్ స్టార్ నటులు ఆర్.ఎస్. నంది మరియు గుంటి రాధికలు జోనగోని యాదగిరిని శాలువాతో ఘనంగా సన్మానించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. పాతికేళ్లుగా నిరంతరాయంగా సమాజ హితం కోసం, వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనదైన ముద్ర వేసిన యాదగిరి కృషిని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. నిబద్ధతతో పనిచేసే వ్యక్తులకు ఇలాంటి పురస్కారాలు లభించడం సమాజంలో మరికొందరికి స్ఫూర్తినిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి గౌరవించిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక ప్రతినిధులకు యాదగిరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజా సేవలో కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య వేదిక సభ్యులు, వివిధ రంగాల ప్రముఖులు మరియు గ్రామస్తులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

# కొమురయ్య చూపు సజీవం

**నేత్రదానంతో ఇద్దరికి చూపు**

**అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**





జమ్మికుంట, మార్చి 31 (నినాదం): జమ్మికుంట పట్టణానికి చెందిన పులవేణి కొమురయ్య (82) సోమవారం కిడ్నీ సంబంధిత వ్యాధి తో మృతి చెందారు. డాక్టర్ నల్ల నారాయణరెడ్డి సమాచారము మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించగా, వారు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీ ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. కీర్తిశేషులు పులవేణి కొమురయ్య నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భార్య పులవేణి కేతమ్మ, కుమారులు చంద్ర య్య-కవిత, వెంక టేష్-మాధవి, కుమార్తెలు, గండు దేవక్క -సంపతి, జీలుక పద్మ-తిరుపతి కి. సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శి వానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ , డాక్టర్ తిరు పతిలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్య దర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చ గిరి నరహరి పాల్గొన్నారు.

# మినీ స్టేడియంపై నీలి నీడలు : అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం

**ఇండోర్ స్టేడియానికి ఎప్పుడు చూసినా తాళమే**


**లక్షలు విలువచేసి స్పోర్ట్స్ కిట్లపై అధికారుల నిర్లక్ష్య ధోరణి**

**నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు ఉండేనా**

**మినీ స్టేడియాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు**







హుస్నాబాద్, మార్చి, 31 (నినాదం):- హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం లోని మినీ స్టేడియం ప్రస్తుతం సమస్యల నిలయంగా మారి క్రీడా కారుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఎంతో మంది గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలిక తీయాల్సిన ఈ క్రీడా ప్రాంగణం, నేడు అధికారుల ఉదా సీనత వల్ల అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా మారుతుండటం శోచనీయం. లక్షల రూపాయల ప్రజాధనంతో కొను గోలు చేసిన స్పోర్ట్స్ కిట్లు క్రీడాకా రులకు అందకుండా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూలన పడి పాడవుతున్న తీరు స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. క్రీడాకా రులు ప్రాక్టీస్ చేసుకోవాల్సిన ఇండో ర్ స్టేడియానికి ఎప్పుడు చూసినా తాళం వేసి ఉండటంతో, వారు లోపలికి వెళ్లలేక బయటే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా స్టేడియం ఆవరణలో ఎక్కడ చూసినా దర్శనమిస్తున్న మద్యం సీసాలు ఈ ప్రాంతం యొక్క పవిత్రతను దెబ్బతీస్తు న్నాయి. రాత్రి సమయాల్లో స్టేడి యం ఆవరణలోకి మందుబాబులు యథేచ్ఛగా ప్రవేశి స్తూ, క్రీడా మైదానాన్ని మందు ప్రాం గణంగా మార్చుతున్నారు. కనీసం భద్రత కోసం ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు లేకపోవడం, ప్రధాన గేటు నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఎవరైనా లోపలికి వచ్చేలా పరిస్థితి తయారైంది. అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయ డంలో యంత్రాంగం పూర్తిగా విఫల మైందనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఈ నేపథ్యంలో మినీ స్టేడి యాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అండగా ఉండా ల్సిన ప్రభుత్వం, వారి కనీస అవసరాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎంతో ఆశతో మైదానానికి వచ్చే క్రీడాకారులు ఇక్కడ మౌలిక వసతులు లేక, మైదానం అంతా ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండి ఉండటం చూసి నిరాశకు లోనవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా స్ఫూర్తిని చంపేలా వ్యవహరి స్తున్న అధికారులపై చర్యలు తీసు కోవాలని, తక్షణమే ఇండోర్ స్టేడి యం తలుపులు తెరిచి, స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేయా లని ఆయన డిమాండ్ చేశారు. మైదానం చుట్టూ రక్షణ గోడను పటిష్టం చేయడంతో పాటు, సీసీ కెమెరాల నిఘా పెంచాలని, అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు. ప్రభుత్వం స్పం దించి హుస్నాబాద్ క్రీడాకారుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ విడుదల చేయాలి



కరీంనగర్, మార్చి 31(నినాదం ): కరీంనగర్ జిల్లాలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సచివాలయం ఎదుట ఈ ఆందోళన జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మద్దతు తెలుపుతూ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులు తమ సేవాకాలంలో ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఉద్యోగ సమయంలో భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న సొమ్మును ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 25 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, వారు పెళ్లిళ్లు, ఇల్లు నిర్మాణం వంటి అవసరాల కోసం ఈ నిధులపై ఆధార పడుతున్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ బెనిఫిట్స్ ఆలస్యం కారణంగా రెండున్నరేళ్లలో సుమారు 50 మంది మానసిక వేదనకు గురై మరణించడం బాధాకరమని అన్నారు. మరోవైపు కాంట్రాక్టుల పేరుతో ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగుల కృషి కీలకమైందని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితోనే బెనిఫిట్స్ నిలిపివేసిందని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్య లను అసెంబ్లీలో ప్రస్తావించాలని బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావును కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల సాధనలో బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయ న స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో రాధాస్వామి సత్సంగం 31వ వార్షికోత్సవం



జమ్మికుంట, మార్చి 31 (నినాదం): రాధాస్వామి సత్సంగం జమ్మికుంట శాఖ 31వ వార్షికోత్సవ వేడుకలు పరమగురు మహరాజ్ బువాదత్త శర్మ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆచార్యులు పాల్గొని భక్తులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. శివవ్రత్ లాల్ మహరాజ్ చెప్పిన 698వ శబ్దంలోని సత్యాన్ని ఆచార్యులు వివరించారు. గురువు ఒక్కరే అనీ, విశ్వంలో కనిపించే అనేక రూపాలు ఆ ఒక్క గురురూపం నుండే ఉద్భవించాయని తెలిపారు. ఈ సత్యాన్ని గ్రహించిన వారు జన్మ మరణ చక్రం నుండి విముక్తి పొందుతారని ప్రబోధించారు. గురువు కేవలం బాహ్యంగా కనిపించే వ్యక్తి కాదని, ప్రతి హృదయంలోనూ నివసిస్తారని వివరించారు.

## ఉద్యోగ విరమణ చేసిన

# ఉద్యోగులు మా కుటుంబ సభ్యులే

**ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు**

**మీ విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలి**

**పదవి విరమణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**



జమ్మికుంట, మార్చి 31 (నినాదం) ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందాల్సిందే అని వారు పదవిలో ఉన్నన్ని రోజులు చేసిన సేవలను మర్చిపోకూడదని మునిసిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న గాజుల ఎల్లయ్య,బూడిద సారయ్య,దొడ్డే మొగిలి,గుల్లి మొగిలి ల పదవీ విరమణ కార్యక్రమం పట్టణంలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపల్ ఆఫీసులో కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ జమ్మికుంట మున్సిపల్ కి అనేక సేవలందించి పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ప్రతి ఉద్యోగికి ఇది సర్వసాధారణమని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఉద్యోగం చేస్తూ మీరు అందించిన సేవలను మేము మర్చిపోలేము అని భవిష్యత్తులో మీకు గాని మీ కుటుంబ సభ్యులకి గాని ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మీ సమస్యలకు స్పందిస్తూ పరిష్కరిస్తానని తెలిపారు. నేను కూడా మున్సిపల్ కార్మికుని కుటుంబానికి చెందిన వాడనని మా తాత కూడా ఇదే మున్సిపాలిటీలో ఉద్యోగం చేశాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమమే మా లక్ష్యమని కార్మికులకు కష్టం వస్తే అండగా నిలబడతామని ఆయన మరోసారి తెలిపారు. కమిషనర్ యండి ఆయాజ్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ , కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్, పొనగంటి రాము మాచర్ల రాజు, సురేష్, కూతడి తిరుపతి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సిఐడి పిలుపు

**-ఏప్రిల్ 4న హాజరుకావాలని నోటీసులు**



జమ్మికుంట, మార్చి 31 (నినాదం) : హుజురాబాద్ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి సర్కార్ భారీ షాక్ ఇచ్చింది. ఈ సంవత్సరం జనవరి నెలలో జరిగిన సమ్మక్క సారక్క జాతర సమయంలో ఎమ్మెల్యే పై నమోదైన కేసును రాష్ట్ర ప్రభుత్వం సిఐడి కి అప్పగించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సిఐడి అధికారులు నోటీసులు జారీ చేసి ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్లోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపించింది. గత జనవరి 29 న హుజురాబాద్ నియోజకవర్గం లో శ్రీ సమ్మక్క సారక్క జాతర సమయంలో జరిగిన గొడవ లో ఎమ్మెల్యే కరీంనగర్ సిపి తోపాటు పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును అసెంబ్లీ సాక్షిగా సీఐడీకి అప్పగించనున్నట్లు సీఎం తెలిపారు. అందులో భాగంగానే సిఐడి అధికారులు ఏప్రిల్ 4వ తేదీన ఎమ్మెల్యే తో పాటు బీఆర్ఎస్ నేతలు గందె శ్రీనివాస్ ఎడవెల్లి కొండల్ రెడ్డి కట్కూరి మల్లారెడ్డి హర్షద్ కొలిపాక అజయ్ తో పాటు పలువురికి నోటీసులు జారీ చేసింది.

## నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపండి

**-మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేసిన ప్రణవ్**



జమ్మికుంట, మార్చి 31 (నినాదం): హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రిని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దాంతో పాటు హుజూరాబాద్ డిపో పరిధిలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా,సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటికే బేతిగల్ టు కరీంనగర్,మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్,జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్,గూడూరి స్వామి రెడ్డి,నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీల మార్జిన్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా చికెన్ వ్యాపారుల బంద్


**ఏప్రిల్ 1 నుంచి సరఫరా వ్యవస్థలో మార్పులు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగింపు**

**జిల్లా చికెన్ కేంద్ర యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. నవాబ్**



కరీంనగర్, మార్చి 31(నినాదం ) కరీంనగర్ జిల్లాలో చికెన్ వ్యాపారులు కంపెనీల అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా బంద్‌కు మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర చికెన్ షాపుల యజమానుల సంఘం ఇచ్చిన పిలుపుకు జిల్లా చికెన్ కేంద్ర యజమానుల సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా స్పందించింది. సంఘం అధ్యక్షుడు ఎం.డి. నవాబ్ తెలిపారు. కొన్ని కంపెనీలు సరైన లాభ శాతం ఇవ్వకుండా చిన్న వ్యాపారులను తీవ్ర నష్టాల్లోకి నెడుతున్నాయని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారం కొనసాగించడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1, నుంచి చికెన్ సరఫరా విధానంలో మార్పులు చేపడుతూ, బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, న్యాయమైన లాభ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్ వి . రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహిం తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్, మార్చి 31(నినాదం ): స్థానిక మంకమ్మ తోటలోని సిద్ధార్థ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ నిర్వహించిన గణిత ప్రతిభా శోధన పోటీలో రాష్ట్ర స్థాయిలో విశిష్ట ఫలితాలు సాధించారు. 6వ తరగతి విద్యార్థి ఎస్. ధనుష్ 3వ స్థానం, 8వ తరగతి విద్యార్థిని వి. ఆప్తి 4వ స్థానం, 9వ తరగతి విద్యార్థిని జి. సాత్విక 5వ స్థానం దక్కించుకున్నారు. వీరు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు పొందారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలను సమర్థంగా ఎదుర్కొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలను చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రైతుల నిరసన**



హుస్నాబాద్, మార్చి 31(నినాదం) ;- నిన్న కురిసిన అకాల వర్షం కారణంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో నిల్వ ఉంచిన మొక్కజొన్నలు పూర్తిగా తడిసిపోయాయని, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ఆ పంటను కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుస్నాబాద్ లోని యార్డ్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆయన నిరసన చేపట్టారు. అనంతరం సింగిల్ విండో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియలో జాప్యం వల్లే రైతులకు ఈ గతి పట్టిందని విమర్శించారు. దాదాపు 18 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం నాలుగు వేల క్వింటాళ్లను మాత్రమే సేకరించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వాతావరణం అనుకూలంగా లేదని ప్రచారం జరుగుతున్నా, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట కళ్లముందే తడిసిపోతుంటే రైతులు కుమిలిపోతున్నారని, ప్రభుత్వం స్పందించి తడిసిన మొక్కజొన్నలను ఏమాత్రం నిబంధనలు పెట్టకుండా కొనుగోలు చేయాలని కోరారు. అలాగే కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతబోయిన శ్రీనివాస్, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, బత్తుల కొమురయ్య, బొజ్జ హరీష్, కందుకూరు సతీష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చామనపల్లి హత్య కేసులో 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

కరీంనగర్, మార్చి 31(నినాదం): కరీంనగర్ జిల్లాలోని చామనపల్లి గ్రామంలో 2019 ఏప్రిల్ 19న జరిగిన బొజ్జ తిరుపతి హత్య కేసులో 15 మంది నిందితులకు జిల్లా ప్రధాన సెషన్స్ న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ప్రతి నిందితుడికి రూ.1,500 జరి మానా కూడా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడైన తిరుపతిని సభ్యత్వం నుంచి తొలగించిన కక్షతో మయాకల ధర్మరాజం ప్రధాన నిందితుడిగా ఇతరులతో కలిసి దాడి చేసి, రాళ్లతో కొట్టి, గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

గాంధీనగర్‌లో

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం**

**సర్పంచ్ పోలు సంపత్**

హుస్నాబాద్, మార్చి 31(నినాదం):- హుస్నా బాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చుల భారాన్ని మోస్తున్న పేదలకు భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పోలు సంపత్ మొత్తం ఒక లక్షా 30 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజే శారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలు సంపత్ మాట్లాడుతూ, నిరుపేద కుటుం బాలకు ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఖరీదైన వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోం దని తెలిపారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా గ్రామ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ము ఖ్యంగా వైద్యం కోసం అప్పుల పాలవు తున్న కుటుంబాలకు ఈ 1.30 లక్షల రూపాయల సాయం ఎంతో ఊరటనిస్తుం దని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దానవేణి రమేష్, నాయకులు స్వామి కుమార్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. తమకు ఆర్థిక వెసులుబాటు కల్పించేలా కృషి చేసిన సర్పంచ్‌కు మరియు నాయకులకిప్రభుత్వానికి లబ్ధిదా రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నకిలీ లెటర్ ప్యాడ్‌లతో అరాచకాలు





జమ్మికుంట, మార్చి 31 (నినాదం): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముసుగులో పింగిలి రాకేశ్ అనే వ్యక్తి సాగిస్తున్న అక్రమాలు ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి. తనను తాను తెలంగాణ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శిగా చెప్పుకుంటూ, నకిలీ లెటర్ ప్యాడ్‌లు సృష్టించి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన నాయకులతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో ప్రదర్శిస్తూ, తనకు ఉన్నత స్థాయి రాజకీయ పలుకుబడి ఉందని నమ్మిస్తూ రాకేశ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని నమ్మబలికి, పేద ప్రజల నుండి భారీగా నగదు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు గ్రామస్థులు మండిపడుతున్నారు. గతంలో కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో రాకేశ్ సాగిస్తున్న అక్రమ వసూళ్లపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులు విచారణ నిమిత్తం కోరపల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు. ఇందిరమ్మ కమిటీలోని ఐదుగురు సభ్యులను విచారించగా, నలుగురు సభ్యులు హాజరయ్యారు. అయితే, అధికారుల ఎదుట తన బాగోతం బయటపడుతుందనే భయంతో నిందితుడు రాకేశ్ అక్కడి నుండి పరారయ్యాడు. అవినీతి పరుడైన రాకేశ్ వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తోందని, తక్షణమే అతడిని పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామస్థులు మరియు స్థానిక కార్యకర్తలు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ఫిషరీష్ కార్యదర్శిగా చెబుతున్న పింగళి రాకేష్ కు అసలు సంఘంలో సభ్యతమే లేదని జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపినట్లు కోరపల్లి సర్పంచ్ కందికట్ల మధుసూదన్ తెలిపారు. రాకేష్ చేస్తున్న అవినీతి అక్రమాలను బయటపెడుతూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన అనంతరం వారు జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి రాకేష్ గురించి వివరాలు సేకరించగా అతనికి సంఘంలో సభ్యత్వం లేదని జిల్లా మత్స్య శాఖ అధికారి తమకు తెలిపినట్లు పేర్కొన్నారు. సంఘం పేరు చెప్పుకొని మోసం చేయడం రాకేష్ చేస్తున్న దుర్మార్గమైన పని అని వారు ఆరోపించారు. ఇతనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మత్స్య శాఖ అధికారులకు వినతి ఇచ్చారు.

# గ్రామ సేవకుడే ప్రథమ పౌరుడు




**100 రోజుల్లో ప్రగతి పరుగులు**
**అభివృద్ధి దిశగా శాయంపేట**
**ప్రజల సహకారం మరువలేనిది..**
**సర్పంచ్ సురేందర్ రావు**



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం):** గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహించడం సర్పంచ్ కర్తవ్యమని శాయంపేట సర్పంచ్ సురేందర్ రావు పేర్కొన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాన్ని వృత్తిగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు నమ్మి అప్పగించిన పదవిని నిజాయితీగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శాయం పేట ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. వంద రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలపై ఆయన వివరించారు. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు చేసి చీకటి సమస్యను తగ్గించామని, పరిశుభ్రత కోసం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ప్రతిరోజూ స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించడం, రోడ్ల పక్కన చెత్తాచెదారం తొలగించడం వంటి చర్యలు తీసుకున్నామని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించామని, పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణం చేపట్టి గ్రామస్థుల ఆధ్యాత్మిక భావాలను



గౌరవించామని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందించడంతో పాటు, 15 ఏళ్లకు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాస్యత, సంఖ్యా మరియు డిజిటల్ నైపుణ్యాల కోసం 102 మంది మహిళలకు ఉల్లాస్ పరీక్ష నిర్వహించామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పంచాయతీ సిబ్బందిని కీలకంగా గుర్తించి సన్మానించడం, పాలకవర్గ సమావేశాలు, గ్రామసభలు నిర్వహించడం వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకు చేసిన పనిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజలు, అధికారుల సహకారం కొనసాగాలని కోరారు. గ్రామ ప్రజలు, పంచాయతీ పాలకవర్గం, అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు 3

**ముఖ్యమంత్రి బాసర పర్యటనకు**
**అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:**
**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**





**నిర్మల్ ప్రతినిధి, బాసర: మార్చి 31 (నినాదం):** బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. త్వరలో బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో.. జవహర్‌నగర్ వాణి



**గబ్బిలాల పేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి**
**కోర్టు కేసులో ఉన్న స్థలాన్ని కాపాడి పాఠశాల నిర్మించాలి**
**నినాదం కథనంతో పాటు పలు పత్రికా కథనాలపై స్పందించిన ఎమ్మెల్సీ**
**స్పీకర్ కు ఎమ్మెల్సీ సత్యం విజ్ఞప్తి**


**జవహర్ నగర్, మార్చి 31 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని పేద పిల్లల చదువుకు దూరం అవుతున్నారని జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయాలని శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పీకర్ కు విన్నవించారు. నగర శివారు ప్రాంతమైన జవహర్ నగర్ సమస్యలపై శాసనమండలిలో నెల్లికంటి సత్యం మాట్లాడంపై జవహర్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నినాదం పత్రికా కథనంతో పాటు ఇతర పత్రికలలో వచ్చిన కథనాలపై ఎమ్మెల్సీ సత్యం స్పందిస్తూ, మూడు లక్షల జనాభాకు రెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలే ఉండడం దారుణమని ప్రపంచం ఆధునిక టెక్నాలజీ వైపు పయనిస్తుంటే కార్మికుల పిల్లలు బాల కార్మికులు గాని మారుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాలు ప్రైవేటు వ్యక్తుల చెర నుండి కాపాడి కోర్టు కేసులను పరిష్కరించాలని ఎమ్మెల్సీ సత్యం మాట్లాడడం పై ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఘనంగా నిర్మిస్తామంటున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ జవహర్ నగర్ లోని గబ్బిలాల పేట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చదువుతోనే జీవితం మారుతుందని బాల్యాన్ని బడిలోనే గడపాలని శాసనమండలిలో ఎమ్మెల్సీ సత్యం జవహర్ నగర్ లో ప్రభుత్వ పాఠశాల సమస్యపై మాట్లాడడంతో వెంటనే పరిష్కారం కావాలని ఆశిస్తున్నామని జవహర్ నగర్ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దీర్ఘకాల సేవ అనంతరం ఘన వీడ్కోలు



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య రిటైర్మెంట్**
**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి రూరల్,మార్చి 31(నినాదం):** దీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగుల పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం రంగంపల్లి లోని సాయి గార్డెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ అధికారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,30 నుంచి 35 సం,రాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారి కు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడంలో పంచాయతీ అధికారి కీలక పాత్ర పోషించారని, కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తూ బాధ్యతలను నెరవేర్చే వారని కలెక్టర్ గుర్తు చేశారు.పదవి విరమణ తర్వాత కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వానికి తమ సూచనలు సలహాలు అందజేస్తూ సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా,ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

**ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం**



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు.
దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.




## వరుస సినిమాలో ప్రభాస్ బిజీ




ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివే శాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## ఓటీటీలోకి రాధిక తాయ్ కిళవి మూవీ





సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.




## రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




## యూట్యూబ్‌లో దురంధర్-2

**ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు**

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం రికార్డుల వేటను కొనసాగిస్తోంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787